# గాయత్రి కళాశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

### కళాశాల ప్రాంగణంలో రంగవల్లులతో ఆకట్టుకున్న విద్యార్థులు



విద్యార్థినులు వేసిన ముగ్గులను పరిశీలిస్తున్న దృశ్యం.

**బద్వేలు అర్బన్, జనవరి 11 ప్రభాతవార్త :**

బద్వేలు పట్టణంలోని మైదుకూరు రోడ్‌లో ఉండే శ్రీ గాయత్రి జూనియర్ కళాశాలలో బుధవారం పాఠశాల కరస్పాండెంట్ కత్తెరపల్లి రామ్మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ మల్లేముల లక్ష్మీ నారాయణ, గౌరవ సలహాదారులు రామలింగారెడ్డి, శ్రీనివాసులురెడ్డిల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ముందస్తుగా కళాశాల ప్రాంగణంలో విద్యార్థినులకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. రంగవల్లుల పోటీలలో విద్యార్థినులు పోటా పోటీగా వేసిన ముగ్గులు పలువురిని ఆకట్టుకునేలా నిలిచాయి. అనంతరం కళాశాల కరస్పాండెంట్ కత్తెరపల్లి రామమోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ మల్లేముల లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలకు నిలయంగా సంక్రాంతి పండుగను ఎంతో ఆనందంగా జరుపుకోవడం జరుగుతుందని, పండుగను పురస్కరించుకొని కళాశాల ప్రాంగణంలో విద్యార్థినులకు రంగవల్లుల పోటీల కార్యక్రమం నిర్వహించి, అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. భావితరాలకు గుర్తుండేలా సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీలలో విజేతలను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం.

# ఆకస్మికంగా గ్రామ సచివాలయం తనిఖీ

### -ప్రభుత్వం ఆశిస్తున్న రీతిలో సచివాలయం సేవలను పెంచండి

### -కలెక్టర్ గిరీషా పిఎస్



**వీరబల్లి.జనవరి11 ప్రభాతవార్త**

ప్రభుత్వం ఆశిస్తున్న రీతిలో సచివాలయం సేవలను పెంచాలని సచివాలయం సిబ్బంది జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. బుదవారం వీరబల్లి మండలం, సోమవారం మరియు వంగిమళ్ల గ్రామ సచివాలయంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనికీ చేశారు. సచివాలయంలో సిబ్బంది హాజరుపట్టికను, ఉద్యోగుల మూమెంట్ రిజిస్టర్, సంక్షేమ పథకాల క్యాలెండర్, ఎస్ఎల్‌ఏ గడువులోగా ప్రజా సమస్యల పరష్కార చర్యలు నివేదిక తదితర రికార్డులను పరిశీలించారు. ఇళ్ల నిర్మాణాల పురోగతిపై ఆరాతీశారు. సోమవారం సచివాలయం పరిధిలో 16 ఇళ్లు ఇంకా ప్రారంభం కాలేదని వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విఆర్‌వో మ్యుటేషన్ సరిగా చేస్తున్నారా లేదా గ్రామస్థులును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో బరువు తక్కువగా ఎత్తు పెరగకపోవడం ఉన్న వారిని డాక్టర్ వద్ద రెగ్యులర్‌గా చెకప్ చేయించి బరువు, ఎత్తు పెరిగే విధంగా పర్యవేక్షణ చేయాలన్నారు. ఆయుష్మాన్ బారత్ కార్డులకు సంబందించి పెండింగ్ లేకుండా త్వరగా పూర్తి చేయాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే తప్పనిసరిగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సచివాలయ సిబ్బంది ప్రతి రోజు మద్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు గ్రివెన్స్ నిర్వహించాలన్నారు. ప్రజల నుంచి అందిన దరఖాస్తులను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలన్నారు. సచివాలయం ద్వారా రోజులో వీలైనన్ని ఎక్కువ సర్వీస్‌లను సకాలంలో అందించాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట తహాశీల్దార్, ఎంపిడివో, తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు





**బద్వేలు రూరల్, జనవరి 11 ప్రభాతవార్త :**

బద్వేలులోని తెలుగుగంగ కాలనీలో ఉండే నారాయణ ఒలంపియాడ్ స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. పాఠశాలలో బోగిమంటలు, గంగిరెద్దుల సవ్వడితో హరిదాసు కీర్తనలతో విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన పాఠశాల ఎజియం రామమోహన రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన తెలుగు రాష్ట్రాలు ఎంతో వైభవంగా జరుపుకునే పండుగ సంక్రాంతి పండుగ ఒకటన్నారు. పంటలు చేతికొచ్చి రైతులు ఆనందంగా ఉండే పండుగ సంక్రాంతి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కిశోర్, అకడమిక్ డీన్ శ్రీకాంత్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రఘురామిరెడ్డి, పావని, లలిత, రాధ, ఎ.ఓ. కేశవరెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధా య్యయులు పాల్గొన్నారు.

# గ్రామసచివాలయాలతో పరిపాలనా సౌలభ్యం - రాచమల్లు

**రాజుపాళెం, జనవరి11, ప్రభాతవార్త.**

మండల పరిధిలోని గాదెగూడూరు గ్రా మంలో బుదవారం నూతన గ్రామ సచివాల యంను ఎమ్మెల్యే రాచమలు శివప్రసాదరెడ్డి భార్య రమాదేవితో పాటు సర్పంచ్ పోలా వరలక్ష్మి, మండల అధ్యక్షురాలు సాత్రి సలో మిలతో కలిసి ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు గ్రామసచివాలయాలు అందుబాటుకు వచ్చినప్పటినుండి అన్నిరకాల శాఖా అధికారులు అందుబాటులో ఉండటంతోపాటు, దరఖాస్తులు, పలురకాల సమస్యలు అక్కడికి అక్కడే పరిష్కరించుకొనటకు అవకాశం ప్రజలకు అందుబాటులోకి వచ్చినదన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు పోలా వెంకటరెడ్డి, రమణారెడ్డి, మండల ఉపాద్యక్షులు వెలవలి నారాయణరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు వైస్ చేర్మేన్ డి.సూర్యనారాయణరెడ్డి, జడ్‌పిటిసి సభ్యురాలు అంజనీకుమారిలతో పాటు మండల పరిధిలోని వైసిపి నాయకులు, యంపిడిఓ సయ్యద హుస్నీసా, సచివాలయ అదికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్లాప్ మిత్రలకు.. ఉమామహేశ్వర్‌రెడ్డి ఔదార్యం..!!



**చిట్వేలి, జనవరి 11 ప్రభాతవార్త**

గత కొన్ని నెలలుగా ఎస్‌డబ్ల్యుపిసి క్లాప్ మిత్రలు జీతాలు అందక ఇబ్బంది పడుతున్న తరుణంలో చిట్వేలి గ్రామ ఉపసర్పంచ్ చౌడవరం ఉమామహేశ్వర్‌రెడ్డి వారికి తన సొంత నిధులతో సంక్రాంతి పండుగ కోసం ఒకనెల జీతాన్ని ఇచ్చి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ మేరకు బుధవారం గ్రామ పంచాయతి కార్యాలయ పరిధిలో ఏడు మంది క్లాప్ మిత్రలకు ఒకనెల జీతాన్ని మొత్తం 42 వేలు వారికి అందించారు. ఉమామహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత కోసం అన్నివేళలా శ్రమించే క్లాప్ మిత్రలు సంక్రాంతి పండుగ సంతోషంగా జరుపుకునేందుకు ఒక నెల మొత్తాన్ని అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతి బాధ్య కార్యదర్శి రమణయ్య, పంచాయతి సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నారాయణ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు





**రాయచోటి టౌన్, జనవరి11**

**ప్రభాతవార్త**

రాయచోటి పట్టణ బోస్ నగర్‌లోని నారాయణ స్కూల్‌లో బుధవారం నాడు ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన నారాయణ స్కూల్ ఏజిఎం చెన్నకేశవరాజు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్తులకు వివరించారు. నారాయణ స్కూల్‌లో కులమతాలకు అతీతంగా అన్ని పండుగలను ముందస్తుగా జరుపుకోవడం వల్ల విద్యార్థులలో కూడా అన్ని పండుగల విశిష్టతలను తెలుపుతున్నామన్నారు. అనంతరం విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించి విద్యార్థిని విద్యార్థులను తెలుపుతున్నామన్నారు. అనంతరం విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించి విద్యార్తిని విద్యార్థులను ఉపాద్యాయులు బోగి పండ్లతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శంకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఎస్.ఖాదర్‌వలి, వైస్ ప్రిన్సిపల్ సుగుణ, నందిని, యువరాజ్, ఏవో నరసింహులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శాశ్వత జాతీయ జెండా ఆవిష్కరణ

**పీలేరు, జనవరి 11 ప్రభాతవార్తః**



పీలేరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో 55 అడుగులు గల జాతీయ జెండాను పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ప్రారంభించారు. బుధవారం స్తానిక గ్రామ పంచాయతీ కార్యలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎక్కడా లేని విధంగా ఉండటం అభినందనీయం అన్నారు. అనంతరం పీలేరు గ్రామ పంచాయతీలో నూతనంగా మంజూరైన నూతన పెన్షన్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి మూడో విడత రూ.2750లు పెన్షన్లు పెంచిన ఘనత సీఎంకే దక్కిందన్నారు. భారతదేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేపడుతున్నారన్నారు. దీర్ఘ కాలిక వ్యాధి గ్రస్తులకు రూ.5వేల నుంచి రూ.10వేలు వరకు పెన్షన్లు పొందుతున్నారని తెలిపారు. పెన్షన్ దార్లు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మైనారిటీ కార్పోరేషన్ ఛైర్మన్ ఇక్బాల్ అహ్మద్, సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా, జడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్ జగన్‌మోహన్‌రెడ్డి, నాయకులు హుమయూన్, ఎన్‌వి. చలపతి, మహితా ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

# అర్హత ఉన్న వారందరికి సంక్షేమ పథకాలు



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి రమాదేవి

**రాజుపాళెం, జనవరి11, ప్రభాతవార్త.**

అర్హతే ప్రమాణంగా అర్హులం దరికి ప్రభుత్వ సంక్షేమపథకాలు ఇం టింటికి అందించిన గణత మన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డికే సాధ్యమైనదని ఎమ్మెల్యే సతీమణి రాచమల్లు రమాదేవి అన్నారు. మండల పరిధిలోని గాదెగూడూరు గ్రామంలో బుదవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సర్పంచ్ పోలా వరలక్ష్మి, మండల అధ్యక్షురాలు సాత్రి సలోమి, వైసిపి నాయకులు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జరిగినది. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఎమెమ్యే సతీమని రమాదేవి గడపగడపకు వెళ్ళి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. వారికి అందిన సంక్షేమ పతకాలు వివరించారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు వెలవలి నారాచణరెడ్డి, జడ్‌పిటిసి సభ్యురాలు అంజనీ కుమారి, మాజీ యంపిటిసి సభ్యుడు రమణారెడ్డి, వైసిపి నాయకులు డి.సూర్య నారాయణరెడ్డి, శివనాగిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ జ్ఞానానంద్, రాజారామ్మోహన్‌రెడ్డి, హరిచంద్రారెడ్డి, శంకరరెడ్డి, బలరామిరెడ్డి, మధుసూధన్‌రెడ్డి, రంగారెడ్డి, యంపిడిఓ సయ్యద్‌హుస్నీషా, డిప్యూటి తాసిల్దార్ సాయి, ఏపిఓ గంగయ్య, ఏఇలు శేఖర్, రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట ఆర్‌డిఓ బదిలీ?

(మొదటి పేజీ తరువాయి)

మండలాల్లో భూకబ్జాలు పతాక స్థాయికి చేరాయి. ఎంతగానంటే వ్యవస్థ నిర్వీర్యమైపోయిందా అన్నంతవరకు వెళ్లింది. తహశిల్దారు స్థాయిలోనే అక్రమాలు భారీగా చోటు చేసుకొన్నాయి. వాటిని కట్టడి చేయడంలో ఆర్‌డిఓ ప్రేక్షకపాత్ర పోషించారనే ఆరోపణలు ఉన్నాయి. పోలి కొండలను పట్టపగలే ఆ క్రమించి ఎలాంటి అనుమతులు లేకుండా రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు అనువుగా సిద్దం చేశారు. చెరువును పూడ్చారు. ఈ విషయంలో ఆర్‌డిఓ, తహశిల్దారులను జిల్లా కలెక్టర్ గిరీషా హెచ్చరించినా వారు ఖాతరు చేయలేదనే ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో కలెక్టర్ స్వయంగా వచ్చి ఆక్రమణలను చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా ఆకేపాడులో వందల ఎకరాల భూములు గత కొంతకాలంగా కబ్జాకు గురయ్యాయి. జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిపై జిల్లా కలెక్టర్‌కు భూముల ఆక్రమణపై ఫిర్యాదు చేశారు. అంతేగాకుండా ఎస్టేట్‌ను ప్రభుత్వ భూమిలో ఆక్రమించి నిర్మించారని ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ భూముల కుంభకోణంలో వెలుగుచూసిన అక్రమాలపై ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు సమాచారం. అయితే ఆర్‌డిఓ బదిలీకి సంబంధించి రాత్రి 10 గంటల వరకు అధికారిక సమాచారం లేదు. అయితే బదిలీ ఖాయమని తెలుస్తోంది. భూ ఆక్రమణలు భారీగా జరిగిన నేపథ్యంలో ప్రభుత్వ భూములను కాపాడేందుకు రాజంపేటకు సబ్‌కలెక్టర్‌ను నియమిస్తారని అధికారిక వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే గత యేడాది ఇక్కడ పనిచేసిన సబ్‌కలెక్టర్ కేతన్‌గార్గ్‌ను బదిలీ చేసి ఆర్‌డిఓ కోదండరామిరెడ్డిని నియమించారు. ఈ నేపథ్యంలో మరలా ఐఎఎస్‌ను ఇక్కడ నియమించడంపై అధికార పార్టీలో పరస్పర అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల మందు ఐఎఎస్ అధికారిని నియమించరని అధికార పార్టీ నేతలు గట్టిగా వాదిస్తున్నారు. రెవెన్యూ వర్గాల ద్వారా అందిన సమాచారం ప్రకారం రాజంపేటకు సబ్‌కలెక్టర్ నియామకం ఐఎఎస్ అధికారి నియామకం దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది.

# రంగసముద్రం గ్రామపంచాయితీలో గడపగడపకు మన ప్రభుత్వం



**పోరుమామిళ్ళ రూరల్, జనవరి 11**

**ప్రభాతవార్త :**

రంగసముద్రం పంచాయతీలోని సచివాలయం-2 గిరి నగర్ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం ఎమ్మెల్యే దాసరి సుధ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి నేతృత్వంలో ఎమ్మెల్యే ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వారికి వచ్చినటువంటి పథకాలను వారికి వివరించి వారి యోగక్షేమాలు తెలుసుకొని మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యా విధానాలను సంక్షేమ పాలనను వివరించి వారిపై చేస్తున్నటువంటి దుష్ప్రచారాలను నమ్మవద్దని తమ మద్దతు వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఎప్పటికీ ఉండాలని కోరారు.

# 175 సార్లు రక్తదానం చేసిన రైట్ హ్యాండ్ ఆర్గనైజేషన్



**పోరుమామిళ్ళ రూరల్, జనవరి 11**

**ప్రభాతవార్త :**

పోరుమామిళ్ల పట్టణంలో ఓ ప్రైవేట్ హాస్పిటల్ నందు, కలసపాడు మండలం మమిల్ల పల్లె గ్రామానికి చెందిన లక్ష్మి దేవిమహిళకు అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరం కాగా పేషంట్ తాలూకు వారు రైట్ హ్యాండ్ ఆర్గనేషన్ స్థాపకులైన షేక్ నాయబ్ రసూల్‌ని సంప్రదించగా రసూల్ వెంటనే స్పందించి రైట్ హ్యాండ్ ఆర్గనేషన్ తరుపున పోరుమామిళ్ల గ్రామానికి చెందిన షేక్ నవీద్ చే బి పాజిటివ్ రక్తదానం చేపించారు. సేవా సంస్థ ఫౌండర్ రసూల్ అడిగిన వెంటనే ముందుకు వచ్చి రక్తదానం చేసిన షేక్ నవీద్ ను రైట్ హ్యాండ్ సంస్థ డైరెక్టర్ ప్రసాద్ పలువురు అభినదించారు. ఈ కార్యక్రమంలో రైట్ అండ్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు అఖిల్, కేశవ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడితే డీలర్లపై క్రిమినల్ కేసులు



**ముద్దనూరు, జనవరి 11**

**ప్రభాతవార్త :**

విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అమ్మే డీలర్లు, వాటి అమ్మకాల్లో ఎలాంటి అక్రమాలకు పాల్పడిన వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల డీలర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఈ సందర్భంగా వారికి తెలియజేసినట్లు వివరించారు. ఈ విషయమై మాట్లాడుతూ అనుమతి పొందిన ఉత్పత్తులను మాత్రమే రైతులకు విక్రయించాలని, కాలం చెల్లిన విత్తనాలను గాని, ఎరువులను గాని, పురుగుల మందులను గాని, దుకాణంలో ఉంచకూడదని అలా ఉంచితే వారి పైన చర్యలు తప్పవన్నారు. అలాగే రైతులకు అమ్మే ప్రతి వాటికి నగదు బిల్లులను ఇవ్వాలని తెలిపారు. డీలర్లు తమ లైసెన్సులను కనిపించే విధంగా దుకాణంలో ప్రదర్శించాలని తెలియజేశారు. కేవలం అనుమతి పొందిన గోడౌన్లలో మాత్రమే నిల్వలను చేసుకోవాలని, అనుమతి లేని గోడౌన్ లో నిల్వలు చేసుకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన వయో బయో ఉత్పత్తులను మాత్రమే రైతులకు విక్రయించాలన్నారు. అలాగే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే విక్రయించాలన్నారు. అంతకంటే ఎక్కువ అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఈపాస్ మిషన్ ద్వారా ఎరువుల అమ్మకాలను కొనసాగించాలని, ఎవరైనా నియమ నిబంధనలు పాటించకుండా అమ్మకాలు జరిపితే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల డీలర్లు పాల్గొన్నట్లు వివరించారు.

# ముందస్తు సంక్రాంతి సంబరాలు

**పుల్లంపేట, జనవరి 11 ప్రభాతవార్త**

పుల్లంపేట మండలం పివిజిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామస్థులతో కలిసి ఉపాధ్యాయులు బుధవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకొన్నట్లు ఉపాధ్యాయులు గంగనపల్లె వెంకటరమణ తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు క్రిష్ణవేణి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు రెడ్డిప్రసాద్, శంకర్‌రాజు, భారతి, సుజిత, శ్రీనివాసులు, చంద్రకుమార్, గౌరిదేవిలు, గ్రామస్థులు, విద్యార్థులు కలిసి సంప్రదాయ వస్త్రదారణతో ఈ సంబరాలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. ముందుగా విద్యార్థులు అందమైన రంగవల్లికలను తీర్చిదిద్ది గౌరిమాతను అందంగా తయారు చేశారు. విద్యార్థినులు, మహిళా ఉపాధ్యాయునిలు గొబ్బిళ్లు తడుతూ పాటలు పాడుతూ అందరిలో ఆనందోత్సాహాలను పెంపొందించారు. బోగిమంటలు వేసి అందంగా నృత్యాలు చేయడం జరిగింది. అనంతరం డప్ వాయిద్యాల నడుమ గౌరిమాతను సమీపంలోని పుల్లంగేటిలో నిమజ్జన కార్యక్రమాన్ని గావించినట్లు గంగనపల్లె పేర్కొన్నారు.

# అన్నమయ్య జిల్లా అద్యాపకులు సంఘం ఎన్నిక



**రాయచోటి, జనవరి11**

**ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లా ప్రభుత్వ అద్యాపకులు సంఘాన్ని బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల రాయచోటి యందు ఎన్నుకోవడం జరిగింది. అద్యాపకులు సంఘం రాష్ట్ర అద్యక్షుడు రవి ఆద్వర్యంలో అన్నమయ్య జిల్లా ప్రభుత్వ అద్యాపకులు సంఘం అద్యక్షుడిగా నాగసురేష్, ఉపాద్యక్షుడిగా రఘు రామయ్య, జనరల్ సెక్రటరీగా ఎం.రామయ్య, ట్రెజరల్‌గా నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీగా వెంకటేష్, స్టేట్ కౌన్సిలర్‌గా షకీలా బేగం, లేడీ సెక్రటరీగా నీరజలక్ష్మిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ప్రెసిడెంట్ రాధాక్రిష్ణ, కడప జిల్లా అద్యక్షుడు రామక్రిష్ణారెడ్డి, స్టేట్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ నారాయణ, గుర్రంకొండ కళాశాల ప్రిన్సిపల్ అమరేంద్ర పాల్గొనడం జరిగింది.

# బాయ్స్ హైస్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**గాలివీడు, జనవరి11 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాద్యాయులు బి.రెడ్డెన్న ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఎంపిడివో శేఖర్‌నాయక్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఉపాద్యాయులందరూ సాంప్రదాయ దుస్తులలో కనువిందు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు పండుగ విశిష్టతపై అవగాహన కల్పించేందుకు ముందస్తు వేడుకలు నిర్వహించామన్నారు. చివరగా మహిళా ఉపాద్యాయులు సంక్రాంతి వంటకాలతో విందు ఏర్పాటు చేశారు.

# నాడు నేడుతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ



**గాలివీడు, జనవరి11**

**ప్రభాతవార్త**

విద్యారంగంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని ఎంపిపి జల్లా సుదర్శన్‌రెడ్డి అన్నారు. బుదవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాద్యాయులు నిర్మల నాయకులతో కలిసి నాడు నేడు ఫేస్-2 కింద 1.20 కోట్ల రూపాయల పనులకు భూమి పూజ చేశారు. ఇందులో 11 అదనపు గదులను నిర్మాణానికి సుదర్శన్ రంగాలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. మన బడి నాడు నేడుతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చారన్నారు. జగనన్న విద్యా కానుక ద్వారా నాణ్యమైన వస్తువులను అందించారన్నారు. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సహకారంతో గాలివీడు మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి తీరుతామన్నారు. శాంతియుతంగా ప్రజల ఆకాంక్షలు నెరవేర్చుతామన్నారు. నూతన విద్యా విధానం తీసుకురావడంతో పాటు విద్యార్థులకు అన్ని వసతులు కల్పించిన ఘనత సిఎం జగన్‌కు దక్కుతుందన్నారు. ప్రవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చుదిద్దుతున్నారన్నారు.

# వడ్డె ఓబన్న 216వ జయంతి వేడుకలు

### బ్రిటీష్ పాలకులపై గెరిల్లా పోరాటం చేసిన యోధుడు



**రాయచోటి.జనవరి11 ప్రభాతవార్త**

స్థానిక వడ్డె ఓబన్న సర్కిల్ (గున్నికుంట్ల క్రాస్)లో వడ్డె ఓబన్న 216వ జయంతి వేడుకలు బుదవారం ఆయన చిత్రపటానికి వడ్డెర విద్యావంతుల రాష్ట్ర కన్వీనర్ కె.జీవానందం సర్పంచ్ పి.వాసు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాత ంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ముఖ్య అనుచరుడైన వడ్డె ఓబన్న బ్రిటీష్ సామ్రాజ్యవాదులు విధించే శిస్తులను వ్యతిరేకంగా గెరిల్లా పోరాటం చేసి తెల్ల దొరలను ముప్పుతిప్పలు పెట్టాడని, చివరి శ్వాస వరకు పోరాడి యుద్దవీరునిగా, భరతమాత ముద్దుబిడ్డగా, దేశ చరిత్రలో వేగుచుక్కలా నిలిచిపోయాడన్నారు. రాయచోటిలో వడ్డె ఓబన్న విగ్రహాన్ని అందరి సహకారంతో ఏర్పాటు చేయడానికి గట్టి ప్రయత్నం జరుగుతోందని త్వరలో విగ్రహకమిటి వివరాలు తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అద్యక్షులు రేపన శివ ప్రసాద్, డి.నాగముని, తదితరులు పాల్గొన్నారు.

# వివోఏల చేతివాటం...!

(మొదటి పేజీ తరువాయి)

దాదాపు 18 సంఘాల వరకు రుణం తీసుకుంటూనే అనధికారంగా దాదాపు వేల రూపాయలు వసూలు చేస్తున్నారని సమాచారం.

**గతంలోనూ ఆరోపణలు....**

గతంలో కూడా వివోఏల ఆగడాలపై పలు ఆరోపణలు వచ్చాయి. ఆ పిర్యాదు వచ్చినప్పుడు కంటి తుడుపు చర్యలు తప్పితే క్షేత్రస్థాయిలో వేరు. వీరి మీద నిఘా కొరబడటంతో వారు ఆడిందే ఆటగా చలామణి అయిపోయింది. గ్రూపులు నుంచి వివరాలు సేకరిస్తే వీరు వసూళ్ల చిట్టా బహిర్గతమయ్యి అవకాశాలున్నాయి. కొంతమంది వివోఏలైతే ఏకంగా తాము పై అధికారులకు ముట్ట చెప్పాలని సాకుతో వసూళ్లకు పాల్పడుతున్నారు.

**పారదర్శకత ఉంటే.....**

గత ప్రభుత్వంలో స్వయం సహాయ సంఘాల పనితీరు వారి రుణాలు మంజూరు విషయంలో అంతా స్వయంగా జరిగేది. ప్రస్తుతం ప్రభుత్వంలో చోటామోటా నాయకులు కూడా ఈ సంఘాలపై అజమాయిషీ చేయడం రుణాల దగ్గర నుంచి పథకాల వరకు తమ ఆశీస్సులతో ఉంటేనే అన్న చందంగా వ్యవహరించడంతో మొత్తం వ్యవస్థ గాడి తప్పింది. సంఘాల ఆర్థిక లావాదేవీలతో పాటు ప్రక్రియలోనూ పారదర్శకత ఉంటేనే మహిళలు మరింత ఆర్థిక సాధికారత సాధించి వాటి ఉద్దేశం నెరవేరుతుంది.

# అనుమతుల పేరుతో అడ్డగోలుగా మట్టి తరలింపు

(మొదటి పేజీ తరువాయి)

తెలపండంటూ గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఒక పక్క రెవెన్యూ అధికారుల అనుమతి లేకుండా ఇరిగేషన్ వారు అనుమతులు ఇవ్వడంతో ఎన్ని క్యూబిక్ మీటర్లు తరలించాలన్నది లేక ఇష్టం వచ్చినట్లు తవ్వుతున్నారని విమర్శలు వసఉత్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు చొరవ చూపి చెరువులో మట్టికి అనుమతి ఇచ్చే ముందు వారికి అధికారుల సూచనల మేరకు నిబంధనల మేరకు మట్టిని తరలించాలనే నియమ నిబంధనల ప్రకారమే మట్టిని తరలించాలని ఆదేశించాలని ప్రజలు కోరుతున్నారు. ఇరిగేషన్ అధికారులను వివరణ కోరగా మట్టి తోలకం అనుమతులు సోమవారానికే అనుమతులు ముగిశాయని, ఇకపై మట్టి తవ్వకాలు జరిపితే చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే నిబంధనల ప్రకారం మట్టి తవ్వకాలు జరగడం లేదని గ్రామస్థులు పలువురు విమర్శిస్తున్నా అధికారులు మాత్రం పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా పర్యవేక్షణ పరిరక్షణ లోపంతో అడ్డగోలుగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, రైతులు వాపోతున్నారు. అధికారులు లేకుండా మట్టి తవ్వకాలు జరిపితే గ్రామస్థులే అడ్డుకొని మట్టి తవ్వకాలు జరగకుండా చూస్తామన్నారు.

# బ్రహ్మంగారి హుండీ ఆదాయం రూ.23 లక్షలు



భక్తులు సమర్పించిన కానుకలను లెక్కిస్తున్న దృశ్యం.

**బ్రహ్మంగారి మఠం, జనవరి 11**

**ప్రభాతవార్త :**


జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను లెక్కించగా 23,00,599 రూపాయలు వచ్చినట్లు దేవాదాయ శాఖ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ పేర్కొన్నారు. బుధవారం మఠం ఆవరణం నందు గతేడాది నవంబరు 19 నుండి ఈ నెల 11వ తేదీ వరకు భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను లెక్కించారు. పూర్వపు మఠాధిపతులు శ్రీ వీరభోగ వసంత వెంకటేశ్వర స్వామి పెద్ద కుమారుడు శ్రీ వెంకటాద్రి స్వామి, వారి తమ్ముడు శ్రీ దత్తాత్రేయ స్వామి, నంద్యాల దేవస్థానాల ఇన్‌స్పెక్టర్ కిరణ్, మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి సమక్షంలో భక్తుల ద్వారా లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో 4.5 గ్రాములు బంగారు, 51 గ్రాములు వెండి భక్తులు సమర్పించినట్లు వారు తెలిపారు.

# మాన్యం భూములు ఆక్రమణ

(మొదటి పేజీ తరువాయి)

వాటిపై అధికారులు నిర్లక్ష్యంగా ఉండడం వలన పూర్తిగా భూములన్నీ అన్యాక్రాంతమయ్యాయి. దేవాలయ భూములు స్వాహా చేసిన వ్యక్తికి రెవిన్యూ కార్యాలయంలో కార్పెట్లు పరిచి సపర్యాలు చేయడం చూస్తుంటే ఇంతటి దురదృష్టకరం మరొకటి ఉండదని స్పష్టంగా కనపడుతుంది. బద్వేలు, గోపవరం మండలాల్లో ఒక సెంటు భూమిని ఆక్రమిస్తేనే చర్యలు తీసుకునే అధికారులు ఎకరాల కొద్దీ మాన్యం భూములు స్వాహా చేసిన ఆక్రమణదారులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మండి పడుతున్నారు. ప్రసిద్ధిగాంచిన వెంకటేశ్వర స్వామి తామర మడుగు భూమి ఈ రోజు కోట్ల రూపాయలు విలువ చేస్తున్నప్పటికీ వాటిని స్వాహా చేసిన ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేయడం ఏమిటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. గతంలో వీటిపైన దుమారం రేగినా నామమాత్రంగా అధికారులు చర్యలు చేపట్టడం, విచారణ పేరుతో చూసీ చూడనట్లు వ్యవహరించడం, ఉన్నత అధికారులకు తప్పుడు నివేదికలు పంపడం వలన భూములన్నీ అన్యాక్రాంతం అవుతున్నాయి. కఠినమైన చర్యలు తీసుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. దేవుని మాన్యం భూములు తాకితే జరిగే పరిణామాలు ఏమిటనేది అధికారులు ప్రశ్నించకపోవడమే పెద్ద తప్పిదం అని భక్తులు మండి పడుతున్నారు. ఇంత వరకూ ఎందుకు చర్యలు తీసుకోలేదని, ఇప్పటి వరకూ ఆ భూ ఆక్రమణదారునికి అధికారులు కూడా వత్తాసు పలకడం శోచనీయం. ఇప్పటికైనా లక్ష్మీపాలెం తామర మడుగు భూమి స్వాహాపై అధికారులు విచారణ చేపట్టి వాటిని స్వాధీనం చేసుకొని యధావిధిగా ప్రసన్న వెంకటేశ్వర స్వామికి తామర మడుగులో వచ్చే తామర పుష్పాలతో పూజలు నిర్వహించేలా చూడాలని భక్తులు కోరుతున్నారు.

# జిల్లా యూత్ కన్వీనర్‌గా పవన్‌కుమార్‌రెడ్డి



**రామాపురం.జనవరి11 ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లాలో వైఎస్సార్‌సిపి జిల్లా యూత్‌కన్వీనర్‌గా రామాపురంకు చెందిన అయోధ్యపురం పవన్‌కుమార్‌రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా పవన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో కన్వీనర్‌గా ఇచ్చిన రాజంపేట పార్లమెంట్ సభ్యుడు మిధున్‌రెడ్డి, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



**పోరుమామిళ్ళ రూరల్, జనవరి 11 ప్రభాతవార్త :**

పోరుమామిళ్ళ టౌన్ రంగసముద్రం పంచాయతీలో హిరో షోరూం వెనుక వైపు నిర్మాణంలో ఉన్న ఇంటిలో బుధవారం గుర్తు తెలియని వ్యక్తి శవం కనిపించినది. కావున తెలిసిన వారు 91211003631 నెంబరు సంప్రదింగలరు.

